# వాస్తవం
డెయిలీ. కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
మంగళవారం
27.01.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(క.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు
ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్




చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


# జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, జనవరి 26 :** నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్?లో ఉన్న అన్ని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్?లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి.



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్

### పార్టీని బొంద పెట్టాలి

చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు.

2లో



టీపీసీసీ అధ్యక్షుడు
మహేష్ కుమార్ గౌడ్

# వారందరూ దేశానికి గట్టి పునాదులు వేశారు

హైదరాబాద్, జనవరి 26: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగా యి.టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తా యని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు.

02లో.

## కేటీఆర్ బహిరంగ

# క్షమాపణ చెప్పాల్సిందే



**హైదరాబాద్, జనవరి 26:** గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్‌ను అవమానించిన మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నాటకాలు ఆడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పైకాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగాన్ని, రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్‌ను అవమానించినందుకు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని

2లో

# వారందరూ దేశానికి గట్టి పునాదులు వేశారు



హైదరాబాద్, జనవరి 26: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే

గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్‌ను అవమానించిన మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నాటకాలు ఆడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్, జనవరి 26: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పైకాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగాన్ని, రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్?ను అవమానించినందుకు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'సభాపతిని ధృతరాష్ట్రుడితో పోల్చడం ఏమిటి? సభ్యుడిగా మీకు సంస్కారముందా? ముఖ్యమంత్రిని అవమానించడం మీది ఏ రాజనీతి మీ నాయన కేసీఆర్ రాజ్యాంగంతో తెలంగాణ వచ్చిందని చెబుతూ అవమానిస్తున్నారు. రాజ్యాంగ వ్యతిరేకులుగా మారి, రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నాటకాలు వేస్తున్నారు, నాటకాలు ఆడిస్తున్నారు' అని ఎమ్మెల్సీ విమర్శించారు.

**ఫ్రస్టేషన్‌తో నాటకాలు..**

అద్దంకి ఇంకా మాట్లాడుతూ.. 'మీరు, పది మంది గురించి మాట్లాడుతున్నారు.. కానీ 39 మందిని మీ పార్టీలో చేర్చుకున్న మిమ్మల్ని ఏమనాలి? మీరు చేసిన రాజ్యాంగ ద్రోహాన్ని ప్రజలు మననం చేసుకుంటున్నారు. ఫ్రస్టేషన్?తో చేస్తున్న మీ నాటకాలను ప్రజలు తిరస్కరించారు. మీరు ప్రతిపక్ష నాయకులుగా ఉండటం దురదృష్టకరం. ఇప్పటికైనా మీరు చేసిన తప్పును గమనించి క్షమాపణ చెబితే మంచిది' అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి



హైదరాబాద్, జనవరి 26: మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్?లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్?ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు.నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్?మంటూ రైతుల అకౌంట్?లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# గారేపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఈఓ ఎడ్ల సతీష్**

**వాస్తవం:కాటారం**

కాటారం మండలంలోని గారేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంఘం సీఈఓ ఎడ్ల సతీష్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది.జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరు పాటించాలని, రైతుల అభివృద్ధే లక్ష్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పనిచేయాలని తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య, వైస్ చైర్మన్ బ్రహ్మ రెడ్డి,డైరెక్టర్లు తిరుపతిరావు, చీమల సత్యం, జక్కుల ఐలయ్య, వేమునూరు ప్రభాకర్ రెడ్డి, బాసాని హిమాకర్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ దబ్బుట స్వామి, సిబ్బంది,రైతులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


# నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కోటపల్లి ఎస్ ఐ.రాజశేఖర్‌ను శాలువాలతో సన్మానం



**వాస్తవం చెన్నూర్ ఆర్సి**

మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగినది మాజీ సర్పంచ్ గజ్జల చందుకోటపల్లి మండల సోషల్ మీడియాబాపు నాయక్ .అరుణ్ నాయక్.దుర్గం రాజేందర్ మరియు ఉప సర్పంచ్ వెకటేశం.వార్డ్ మెంబర్స్‌కొండు రాజేష్. మధూ. తిరుపతి. ఆంజన్న. నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగన్‌బడి వన్ సెంటర్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వీరనారి వేషంలో మనస్వి ఆకర్షణ**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు అంగన్?బడి వన్ సెంటర్ లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారుల ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక వైభవాన్ని తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా అంగన్?బడి వన్?లో చదువుతున్న గుగులోతు మనస్వి అనే విద్యార్థిని వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె వేషధారణలోని నైపుణ్యం, దేశభక్తిని ప్రతిబింబించే అభినయం హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్న వయసులోనే దేశ చరిత్రలోని మహానీయుల గురించి అవగాహన కల్పిస్తూ, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలను ఈ విధంగా జరుపుకోవడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థిని మనస్వి నీ అంగన్?బడి సిబ్బంది, గ్రామ ప్రజలు ప్రశంసించారు.

# జైపూర్ మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జైపూర్:వాస్తవం జనవరి 26**

జైపూర్ మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి దేశభక్తి భావాన్ని చాటారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వనజ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఎంపీడీఓ సత్యనారాయణ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద చెన్నూర్ మార్కెట్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే బీసీ జేఏసీ కార్యాలయంలో కన్వీనర్ మార్త మారుతీ జెండా



ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.జైపూర్ పాఠశాలలో హెచ్?ఎం శ్రీనివాస్, బీసీ బాలికల వసతి గృహంలో వార్డెన్ సుధారాణి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం సంతోష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగానికి గౌరవం తెలుపుతూ జైపూర్ మండల కేంద్రం మొత్తం దేశభక్తి నినాదాలతోమర్మోగింది.

# 'తహసీల్' టు 'పంచాయతీ' అంతా 'గణ'తంత్రమే!

**తుంగతుర్తి మండల వ్యాప్తంగా మువ్వన్నెల రెపరెపలు ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు**

**తుంగతుర్తి (వాస్తవం ప్రతినిధి):**

తుంగతుర్తి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగింది. పాలన యంత్రాంగంలోని ప్రధాన కార్యాలయమైన తహసీల్ మొదలుకొని, గ్రామ స్థాయిలోని పంచాయతీ వరకు ప్రతి కార్యాలయం దేశభక్తితో వెల్లివిరిసింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేసి వందనం సమర్పించారు.ప్రధాన కార్యాలయాల్లో సందడి: మండలంలోని కీలక ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండుగ ఘనంగా జరిగింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దయానంద్, మండల పరిషత్? కార్యాలయంలో ఎంపీడీవో శేష్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ఎండి. గౌస్ పాషా, పోలీస్? స్టేషన్లో ఎస్సై క్రాంతి కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో: మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. వీరిలో వ్యవసాయ శాఖ ఏడీఏ రమేష్ బాబు, ఎంఈవో బోయిన్ లింగయ్య, ఉపాధి హామీ ఏపీఓ కృష్ణ, ఐకేపీ ఏపీఎం అశోక్ కుమార్, పంచాయతీరాజ్ డిఈ లింగా నాయక్, ఉప కోశాధికారి లక్ష్మి, గ్రంథాలయ అధికారి రంగారావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, ఎక్సైజ్ సిఐ రజిత, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ, పశు వైద్యాధికారి రవి ప్రసాద్, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ అజయ్, విద్యుత్ శాఖ ఏఈ సురేందర్




నాయక్, మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేష్, రైతు సేవ సహకార సంఘం స్పెషల్ ఆఫీసర్ బడే సాబ్ ఉన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి జెండాను ఆవిష్కరించారు.రాజకీయ, స్వచ్ఛంద సంస్థల వేడుకలు: రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఆర్డీఆర్ నివాసం)లో పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య జెండా ఎగురవేశారు. లయన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు పాలవరపు సంతోష్, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, యువజన సంఘాల అధ్యక్షులు జెండా పండుగను నిర్వహించారు.ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పిల్లలా వీరు చిచ్చర పిడుగులా వారెవ్వా




**నెట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఎంపిక, ఎస్సై జి. నరేష్ చేతుల మీదుగా ఘన సన్మానం**

**వాస్తవం న్యూస్ మందమర్రి:సోమవారం జనవరి 26,**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో నిర్వహిస్తున్న కృష్ణవేణి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఆర్. అశ్వద్ అనే అబ్బాయి జనవరి మాసంలో ఖమ్మం జిల్లాలోని "సీడర్ వాలే " పాఠశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో.. నిర్వహించిన అండర్ -14 రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా తరఫున అత్యంత క్రీడా ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి నెట్బల్ పోటీలలో ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ రామ్ వేణు తెలిపారు . ఈనెల 28 నుండి 31 వరకు మహారాష్ట్రలోని నాందేడ్ లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మందమర్రి పట్టణ ఎస్సై జి .నరేష్ ఈ విద్యార్థి ని ఘనంగా సన్మానించి, క్రీడల్లో విద్యార్థులు ఎప్పుడు ముందుండాలని ఆటలతో క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని అంతే కాకుండా.. శారీరక దృఢత్వం ,మానసిక ఉల్లాసం కలిసి వ్యక్తిత్వ వికాసం ఏర్పడి సమాజంలో ఉన్నతమైన స్థానానికి ఎదిగి క్రమశిక్షణతో కూడిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆయన చెప్పుకొచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ రామ్ వేణు మాట్లాడుతూ.. మా పాఠశాలలో చదువుతోపాటు ,క్రీడల్లో కూడా గత కొంతకాలంగా.. ఉత్తమ శిక్షణను ఇస్తున్నామని , ఇప్పటికీ.. మా పాఠశాల తరఫున నెట్ బాల్ క్రీడకి జాతీయస్థాయికి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలుపుటకు సంతోషిస్తున్నామనీ పాఠశాల ప్రిన్సిపల్ ఏ.గుణవతి తెలిపారు. ఈ కార్యక్రమం లో.. పాఠశాల ఉపాధ్యాయులు పి ఈటి ,? గణేష్ ,రామ్ తిరుమల ,మోకనపల్లి బద్రి, శ్రీజ ,కృష్ణమోహన్ ,రీటా రాణి, వెంకటస్వామి ,వెంకటేశ్వర్లు ,స్పందన శేరీనా, రజిత ,శివాని, వాణి తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ శాఖలపై ప్రసంగం**
**ప్రభుత్వ పథకాలు, సంక్షేమ వివరాలతో కూడిన శకటాలు, స్టాళ్లు**
**ఆకట్టుకున్న విద్యార్థులు నృత్యాలు**
**పలువురు లబ్ధిదారులకు పరికరాల పంపిణీ**

వాస్తవం: రాజన్న సిరిసిల్ల

భారత దేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు.
గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ భక్తి గీతాలపై విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
బిస్టాళ్లు.. శకటాలు..
పోలీస్ శాఖ, చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, అగ్నిమాపక శాఖ, ఎస్డీఆర్ఎఫ్, వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో తమ తమ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళను జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కలిసి పరిశీలించారు. వాటి వివరాలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, చేనేత, జౌళి శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖ, రోడ్డు రవాణా శాఖ శకటాలు పూర్తి వివరాలతో అద్భుతంగా తీర్చిదిద్దగా, విశేషంగా ఆకట్టుకుంది. దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ 17, పలువురు విద్యార్థులకు ల్యాప్ టాప్, 5జీ స్మార్ట్ ఫోన్ పంపిణీ చేశారు.
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు.
ఉత్తమ శకటాలు ప్రదర్శించిన శాఖల అధికారులు, విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ శాఖలకు చెందిన 273 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందిచారు.
ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా విచ్చేసిన అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఇటీవలే మన జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో సజావుగా నిర్వహించుకున్నాము. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు. నేటి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మీ ముందు వివరిస్తున్నాను.

రైతు భరోసా, రుణ మాఫీ
రైతు భరోసా పథకం కింద 149 కోట్ల 27 లక్షల రూపాయలు లక్ష 26 వేల 278 మంది రైతులకు ఇవ్వడం జరిగినది. రైతు రుణ మాఫీ పథకం ద్వారా 46 వేల 492 రైతులకు.. 370 కోట్ల 75 లక్షల రూపాయల లాభం చేకూరింది.

మహాలక్ష్మి పథకం

మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 59 లక్షల జీరో టికెట్లపై మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. ఆహార భద్రతా కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయబడుచున్నది. జిల్లాలో 93 వేల 104 కుటుంబాలు లబ్ది పొందుచున్నారు.

ఇందిరా మహిళా శక్తి
ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలలో మెప్మా ద్వారా 2 కోట్ల 10 లక్షలతో 102 ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగినది. తొమ్మిది మండల సమాఖ్యల ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరిగినది. 2 వేల 837 స్వయం సహాయక బృందాలకు 382 కోట్ల 97 లక్షల తో బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించడం జరిగినది. అర్హత గల మైనారిటీ మహిళలకు మొదటి విడతగా 495 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగినది.

గృహ జ్యోతి
ఈ పథకం కింద మార్చి 2024 నుంచి డిసెంబర్ 2025 వరకు 21 లక్షల 65 వేల 626 జీరో బిల్లులు జారీ చేసి, 84 కోట్ల 32 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది.

ఇందిరమ్మ ఇండ్ల పథకం
స్వంత ఇంటి కలను నిజం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నది. 7 వేల 408 ఇండ్లు మంజూరు చేయడం జరిగినది. ఒక్క ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు 185 ఇండ్ల నిర్మాణము పూర్తైనది.
వీటీఏడీఏ ద్వారా రాజరాజేశ్వర దేవస్థానం అభివృద్ధి దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం పలు అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్నది. ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, శ్రీ బద్ది పోచమ్మ గుడి అభివృద్ధి, రోడ్ల విస్తరణ, నిత్య అన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్ తో పాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారి సహకారంతో నాంపల్లి గుట్ట పైన యుద్ధ విమానం ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు చేస్తున్నాము. ఇప్పటి వరకు 291 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇంకా వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 980 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగినది.

ప్రజారోగ్యానికి భరోసా
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. రెండు నూతన పీహెచ్ సీ భవనాలు ప్రారంభమైనవి. నాలుగు పీహెచ్ సీలు, 17 సబ్ సెంటర్ భవనాలు ప్రగతిలో ఉన్నవి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ ఏడాది 51 శాతం ప్రసవాలు జరిగినవి. గర్భవతులు, బాలింతలకు రవాణా, పౌష్టిక ఆహారం, అత్యవసర మందులు, రక్త పరీక్షలు, ఆపరేషన్స్, నవజాత శిశువు సంరక్షణ ఉచితముగా కల్పిస్తున్నాము. జిల్లాలోని ప్రజలందరికీ రేయింబవళ్ళు అత్యవసర వైద్య సేవల కొరకు 12 వాహనాలు అందుబాటులోకి తేవడం జరిగినది. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా 90 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతున్నది.

నేతన్నలకు చేయూత

సిరిసిల్లలోని నేతన్నలకు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు అమలు చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ తో నూలు బ్యాంక్ ఏర్పాటు చేసినది. 6 కోట్ల 22 లక్షల మీటర్ల ఇందిరమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల నేత పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది. కార్మికులకు నిరంతరం ఉపాధి అందుతుంది.

పారిశ్రామిక ప్రగతిబి
జిల్లాలోని అపెరల్ పార్క్ నందు గోకులదాస్ ఇమేజెస్, పంక్చువేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలు 9 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభించాము. 1 వేయి 900 మందికి ఉపాధి కల్పించడం జరిగినది. 309 ఎకరాలలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడమైనది.

విద్యా వికాసం
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా వేములవాడ నియోజక వర్గానికి 200 కోట్ల తో మంజూరు అయినది. బాలిక సాధికారిక లక్ష్యంతో నడుస్తున్న 13 కేజీబీవీ విద్యాలయాల్లో విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఎంసెట్ ఇతర పోటీ పరీక్షల్లో శిక్షణ ఇస్తున్నాం. 486 పాఠశాలలో ఐసీటీ ల్యాబ్స్ కల్పించి ఎఫ్ ఎల్ పీల ద్వారా డిజిటల్ మాధ్యమంలో 38 వేల మంది విద్యార్థులకు బోధించడం జరుతున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హాస్టళ్ళలో డైట్, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం భారీగా పెంచడం జరిగింది. కామన్ డైట్ ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతున్నది. జిల్లాలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన వసతుల కల్పనకై 1 కోటి 81 లక్షల రూపాయలు, అలాగే ప్రయోగశాలల అభివృద్ధికి ఒక్కో కళాశాలకు 50 వేల రూపాయల చొప్పున మంజూరు కాబడినవి.

తాగునీటి సరఫరా
సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లాలో నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నాము. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సన్నాలకు రూ. 500 బోనస్
ఈ ఖరీఫ్ లో 2 లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించి 645 కోట్ల రూపాయలను 49 వేల 8 మంది రైతుల ఖాతాలలో జమ చేయబడినది. రూ. 500 చొప్పున 3 కోట్ల 59 లక్షల రూపాయలను 1 వేయి 541 మంది రైతులకు సన్న రకాల బోనసు కింద చెల్లించడమైనది.

. కొత్త రేషన్ కార్డులు
జిల్లాలో 1 లక్ష 94 వేల 415 రేషన్ కార్డులు ఉండగా, 5 లక్షల 71 వేల 958 మందికి ప్రతి నెల 665 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేయబడుతున్నది. జిల్లాలో జనవరి, 2025 నుంచి 22 వేల 68 కొత్త రేషన్ కార్డులు ఇచ్చాము.

కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్లు

కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్ కింద 1 వేయి 50 మంది గీత కార్మికులకు ఉచితంగా కిట్లు అందించాం.

ఉచిత చేప పిల్లల పంపిణీ
జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 348 చెరువుల్లో 1 కోటి 36 లక్షల చేప పిల్లలను 100% సబ్సిడీపై నీటిలో వదలడం జరిగినది. 5 చెరువులలో వందశాతం సబ్సిడీపై 29 లక్షల 80 వేల మేలు రకాలైన రొయ్య పిల్లలను విడుదలకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగినది.
మహిళా, శిశు, వృద్దులు, దివ్యాంగుల సంక్షేమం వృద్దుల కొరకు జిల్లాలో ఆశ్రమాలు ఏర్పాటు చేసి 41 మందికి సేవలు అందించడం జరుగుతుంది. వృద్దుల డే కేర్ సెంటరును కూడా ప్రారంభించడం జరిగింది. 25 మంది ట్రాన్స్ జెండర్స్ కి గుర్తింపు కార్డ్స్ అందించాము. సఖి కేంద్రం ద్వారా 1 వేయి 364 కేసులు పరిష్కరించడం జరిగినది. దివ్యాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందించడం జరిగింది. ఆర్థిక స్వావలంబన పథకం క్రింద దివ్యాంగులకు పెట్రోల్ పంపు ఏర్పాటు చేయడం జరిగినది. 104 మంది దివ్యాంగులకు 96 లక్షల 89 వేల రూపాయలు సబ్సిడీ అందించి స్వయం ఉపాధిని ప్రోత్సహించడం జరుగుతున్నది. అనాథ పిల్లల కోసం నెలకు 4 వేల రూపాయల చొప్పున 112 మందికి మిషన్ వాత్సల్య పథకం క్రింద స్పాన్సర్ షిప్ అందించడం జరిగినది. "ఆరోగ్య లక్ష్మి" లో భాగంగా అంగన్ వాడీ కేంద్రాలలో 18 వేల 838 మంది 6 నెలల నుంచి 3 ఏండ్ల పిల్లల ఒక్కొక్కరికీ నెలకు 2.5 కి.గ్రా. బాలామృతం ప్యాకెట్, 16 గ్రుడ్లు టేక్ హోం రేషన్ గా అందించడం జరుగుతున్నది. జిల్లాలో 8 నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించడం జరిగినది. వేములవాడ లో నూతన ఐసీడీఎస్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది.

చేయూత పెన్షన్లుబి

జిల్లాలో 1 లక్ష 16 వేల 612 మంది వృద్దులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, టెకేదార్లకు మరియు ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ పేషంట్లకు ప్రతి నెలా 25 కోట్ల 60 లక్షల రూపాయలు చేయూత పెన్షన్ కింద పంపిణీ చేయడం జరుగుతుంది.

భూ భారతి



భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2025లో నూతన భూభారతి చట్టం అమలులోకి తెచ్చి పోర్టల్ ప్రారంభించింది. ఈ చట్టంలో భాగంగా భూమి కొలతల సమస్యల పరిష్కారానికి జిల్లాలో 66 మంది లైసెన్స్డ సర్వేయర్లను నియమించడం జరిగినది.

గ్రామ పంచాయతీల వికాసం

గ్రామ పంచాయతీలలో పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ 1 వేయి 203 మంది మల్టీ పర్పస్ వర్కర్లను నియమించి, ప్రతి నెలా రూ.9500 చొప్పున చెల్లించడం జరుగుతున్నది. జిల్లాలో 9 నూతన జీపీ భవనాలు నిర్మించడం జరిగినది.

మునిసిపాలిటీల వికాసం

సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ లోని జంక్షన్ల సుందరీకరణ, వివిధ వార్డులలో ఆధునిక మరుగుదొడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నది. అమృత్ 2.0 పథకం క్రింద మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులు కూడా చేయడం జరగుతున్నది.

ప్రజా సమస్యల పరిష్కారం

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఈ సంవత్సరం వివిధ శాఖలకు సంబంధించిన 3074 దరఖాస్తులను పరిష్కరించడం జరిగినది. ప్రజల సమస్యల పరిష్కారమే ముఖ్యమైన ఏకైక లక్ష్యంతో నేను, నా జిల్లా యంత్రాంగం చిత్తశుద్దితో పనిచేస్తున్నాము. జిల్లాలోని వివిధ శాఖల ద్వారా నిరంతరంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నాం. ఇందుకు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. గణతంత్ర వేడుకల సందర్భంగా మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను.
ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓ లు వెంకటేశ్వర్లు, రాధాభాయి, సిరిసిల్ల డీ ఎస్ పీ నాగేంద్రచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకం ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**వాస్తవం : భూపాలపల్లి**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముందుగా పోలీసులు, సాయుధ దళాలు, ఎన్ సీసీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశం స్వతంత్ర, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన సందర్భంగా ఈ రోజును పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. మన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ సభ సభ్యుల కృషి అభినందనీయమని, ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించే గొప్ప రాజ్యాంగం మనదని కలెక్టర్ అన్నారు. స్వాతంత్ర్య సాధనలో ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో కీలక మార్పుకు దారితీసిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు కోటి 85 లక్షల 97 వేల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, రూ.97 కోట్ల 43 లక్షలు మహిళలకు ఆదా అయిందన్నారు.వైద్య ఆరోగ్య సేవలు పేదలకు భరోసారాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య బీమా పరిమితిని ప్రభుత్వం 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో 39,605 మంది ఈ పథకం ద్వారా వైద్య సేవలు పొందగా, రూ.88 కోట్ల 13 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఔషధి ద్వారా 1,03,402 మందికి వైద్య సేవలు, 5,690 మంది మహిళలకు ఆరోగ్య మహిళా క్యాంపులు, 65 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మహాదేవపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్?లో డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.రైతు భరోసారైతు బరోసా పథకం ద్వారా ప్రతి సీజన్?కు ఎకరాకు రూ.6 వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 1,24,496 మంది రైతులకు రూ.96 కోట్లు చెల్లించామని చెప్పారు. రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బీమా పథకంలో 72,058 మంది నమోదు చేసినట్లు తెలిపారు.జిల్లాలో వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామని తెలిపారు. 46,840 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు, గృహజ్యోతి పథకం ద్వారా 56,525 కుటుంబాలకు రూ.37 కోట్ల 42 లక్షలు ప్రభుత్వమే సబ్సిడీ చెల్లించినట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంనిరుపేదలకు గౌరవ నివాసం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 3,943 ఇండ్లు మంజూరు, 3,180 ఇండ్లకు మార్క్ అవుట్ ఇచ్చామని, ఇప్పటి వరకు రూ.51 కోట్ల 40 లక్షలు విడుదల చేశామని తెలిపారు.పేదలకు వరంమహాలక్ష్మి గ్యాస్ పథకం: ఈ పథకం ద్వారా 68,311 మందికి రూ.500కే గ్యాస్ ఇస్తున్నామని ఇప్పటి వరకు 2,36,243 సిలిండర్లు సరఫరా చేసి రూ.6 కోట్ల 55 లక్షల సబ్సిడీ చెల్లించినట్లు తెలిపారు.277 రేషన్ దుకాణాల



ద్వారా 1,37,950 కార్డుదారులకు బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. వానాకాలం పంట ద్వారా 1,15,853 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.274 కోట్లు చెల్లించామని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు.మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. సమ్మక్క--సారక్క మహిళా జిల్లా సమాఖ్యలో 87,134 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా ఇప్పటి వరకు రూ.240 కోట్లకు పైగా రుణాలు, 1,17,220 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు. భూపాలపల్లి మున్సిపాల్టీలో రూ.113 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, పట్టణ మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, వ్యక్తిగత రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు.మారుమూల గ్రామాలు, నిరుపేదల సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పార్లమెంట్, శాసన మండలి, శాసన సభ్యులకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, మీడియా మిత్రులకు జిల్లా కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తదుపరి ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్ల పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఆర్డిఓ బాలకృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 'ఆర్టికల్-3' లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదు

**రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు మాని హామీలను నెరవేర్చండి**

**ప్రశ్నిస్తే అక్రమ కేసులా సిట్ లు, కమిషన్ల పేరుతో ప్రతిపక్షాలపై వేధింపులు ఆపండి.**

**సింగరేణి బొగ్గు కుంభకోణంపై 'సిట్టింగ్ జడ్జి'తో విచారణ జరిపించాలి.**

**హామీల అమలులో విఫలం.. మహిళలు, రైతులు, నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్**

**రాజ్యాంగ విరుద్ధ పాలనపై ప్రజలు తిరగబడక ముందే పద్ధతి మార్చుకోండి**

**బాల్కొండ గణతంత్ర వేడుకల్లో ఘాటుగా స్పందించిన మాజీ మంత్రి వేముల**

**మోర్తాడ్ జనవరి 26 వాస్తవం ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని, కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలబడటానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని కొనియాడారు. మనందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది మన భారత రాజ్యాంగమేనని వేముల కొనియాడారు.

వంద సంవత్సరాల తర్వాత కూడా దేశ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించి, ఎంతోమంది మేధావులతో చర్చించి అంబేద్కర్ ముందుచూపుతో మనకు అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించారు.నాడు ఒక రాష్ట్రం నుండి మరొక ప్రాంతం విడిపోవాలంటే ఆ రాష్ట్ర అసెంబ్లీ సమ్మతి తప్పనిసరి అని వాదించినప్పటికీ, అంబేద్కర్ తన దూరదృష్టితో చిన్న రాష్ట్రాల ఏర్పాటు కోసం రాజ్యాంగంలో 'ఆర్టికల్-3 ని పొందుపరిచారని గుర్తుచేశారు. ఆనాడు ఆంధ్రా పాలకులు తెలంగాణ ఇవ్వడానికి ఒప్పుకోకపోయినా, అసెంబ్లీ తీర్మానంతో సంబంధం లేకుండా పార్లమెంట్ నిర్ణయంతో తెలంగాణ రావడానికి కారణం ఆ ఆర్టికల్-3 మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ దేశం మన అందరిదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని రాజ్యాంగం చెబుతోందని గుర్తు చేశారు.గత కొన్ని దశాబ్దాలుగా రాజ్యాంగ స్ఫూర్తితో దేశం ముందుకు వెళ్తోందని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో కొన్ని అపశ్రుతులు దొర్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరుగుతున్న పరిణామాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పిలుపునిచ్చారు.రాజ్యాంగం ప్రజలకు, ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కును కల్పించిందని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేస్తోందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను గురించి అడిగితే పోలీసులను, సిట్ (సాకు)లను, కమిషన్లను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లాంటి నాయకులను విచారణల పేరుతో వేధించడం సరికాదన్నారు.సింగరేణి బొగ్గు



టెండర్ల వ్యవహారంలో జరిగిన భారీ అవినీతిలో సాక్షాత్తు ముఖ్యమంత్రి బంధువుల హస్తం ఉందని ఈ విషయంపై హరీష్ రావు గారు ప్రశ్నిస్తే ఆయనకు, కేటీఆర్ కు నోటీసులు ఇచ్చి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ఈ కుంభకోణంపై 'సిట్టింగ్ జడ్జి'తో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సిట్ (సాకు) లు, కమిషన్ల పేరుతో ప్రతిపక్ష నాయకులను వేధించడం మానుకోవాలని హితవు పలికారు. పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకొని రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేయవద్దని హెచ్చరించారు. అధికారులు, పాలకులు, ప్రతిపక్షాలు అందరూ రాజ్యాంగానికి లోబడి పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టి మరల్చడానికి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు.ప్రభుత్వం తక్షణమే మహిళలకు నెలకు రూ. 2,500, వృద్ధులకు రూ. 4,000 పెన్షన్,నవ వధువులకు తులం బంగారం, యువతకు 2 లక్షల ఉద్యోగాలు, రూ. 4,000 నిరుద్యోగ భృతి,రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 15,000 రైతుబంధు, వడ్లకు రూ. 500 బోనస్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారుగణతంత్ర దినోత్సవ స్ఫూర్తితోనైనా ప్రభుత్వం తన పద్ధతి మార్చుకొని, రాజ్యాంగబద్ధంగా పాలన సాగించాలని హితవు పలికారు. లేనిపక్షంలో రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే పోరాడి ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని, ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



**వాస్తవం / ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఆబ్కారీ శాఖ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, గ్రంథాలయం, తపాలా కార్యాలయం, వివిధ కుల సంఘాల భవనాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, ఉప సర్పంచ్ బందారపు బాలరెడ్డి గ్రామ ప్రజలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం పాడారు.అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ భవనాలు, కుల సంఘాల కార్యాలయాల్లో రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతి ప్రధానం



**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొంపల్లి , దూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆటపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సంకల్ప్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ బహుమతి ప్రధానం చేసాను. ఈ సందర్భంగా సతీష్ సాగర్ మాట్లాడుతూ విదార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అనేక రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహిస్తున్న పాఠశాల విద్యార్థులకు , వాళ్ళ తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు. క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు , పాల్గొన్న విదార్థుల అందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శకుంతల, కరుణ, బ్రహ్మచారి, కృష్ణ, రమేష్, వేణుగోపాల్, సంకల్ప్ ఫౌండేషన్ సభ్యులు ఉప్పరి మహేందర్ సాగర్, శ్రీకాంత్, లక్ష్మణ్, నరేష్, దుర్గా రావు, రాజేష్, సంతోష్, మహేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ద్రోణ స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వాస్తవం న్యూస్ లక్ష్మణ చందా**

లక్ష్మణ్ చందా ద్రోణ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించి సైనికులు మరియు స్వతంత్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు జై జవాన్ జై కిసాన్ వంటి దేశభక్తి నినాదాలతో పాఠశాల మారుమోగింది గౌతమ బుద్ధుడు ఇండియన్ కరెన్సీ 150 సంవత్సరాల వందేమాతరం వంటి శకటాల ప్రదర్శన అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరస్పొండెంట్ సురేష్ రెడ్డి ప్రిన్సిపల్ గంగాధర్ సార్ వైస్ ప్రిన్సిపాల్ ముత్యం సార్ మరియు శ్రీనివాస్ సార్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

# ధరణి పేరుతో రైతులను మోసం చేసిన బిఆర్ఎస్

**భూమిలేని పట్టణ ప్రజలకు 72 గజాలతో ఇండ్లు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వాస్తవం మరిపెడ**



గత ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను మోసం చేసింది నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికార లోకి వచ్చి రెండు సంవత్సరాల్లో చుట్టం లాంటి భూభారతి చట్టం తెచ్చి రైతులకు మేలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నుంచి అర్హులైన వారికి మంజూరైన రైతు సబ్సిడీ యంత్రాలను ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల పాలిట గుదిబండగా మారిన ధరణిని బంగాళాఖాతంలో వేసి భూభారతి లాంటి రైతు చుట్టంలాంటి చట్టాన్ని తెచ్చి భూ తగాదాల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గడచిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజా ప్రభుత్వం రావాలని ప్రజా ప్రభుత్వం వస్తే రైతన్నల కష్టాలు తీరుతాయని రైతులను ఇబ్బంది పెట్టిన టిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి రైతులకు మేలు చేసే ప్రజా ప్రభుత్వాన్ని బలపరచారన్నారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలు పండిస్తే బోనస్ వేస్తామని చెప్పి క్రమం తప్పకుండా బోనస్ వేస్తున్నామన్నారు. పేద ప్రజల కోసం ఇప్పటికే నిరుపేదలకు సన్నబియ్యం 200 యూనిట్లు ఉచిత కరెంటు విద్యార్థులకు కాస్మోటిక్ మిస్ చార్జీల పెంపు ఉచిత బస్సు వడ్డీ లేని రుణాలు రాష్ట్రంలో సుమారు 26 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. స్థలం లేని నిరుపేదలకు వచ్చే ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని అంతేకాకుండా ఇల్లు లేని నేర్పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు అర్హులైన పేదవారికి 72 గజాల చొప్పున కేటాయించే మహత్తరమైన కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ప్రజలకు అన్ని విధాల మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో తప్పకుండా గెలిపించాలని అలాగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వం సబ్సిడీ ని ఎత్తివేస్తే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీ సబ్సిడీ ద్వారా రైతులకు యంత్రాలను క్రమం తప్పకుండా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, యువ నాయకులు నూకల అభినవరెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ అయిలమల్లు, వ్యవసాయ అధికారులు ఏడిఏ విజయ్ చంద్ర, ఏవో వీరా సింగ్ ,తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీ కమిషనర్ విజయానంద్, నాయకులు బానోతు రామ్లాల్ ,గంధసిరి అంబరీష ,కాలం రవీందర్ రెడ్డి, ఆఫ్జల్ , సూరబోయిన ఉప్పలయ్య కుడితి నరసింహారెడ్డి, నరేష్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బానోతు నరేష్ నాయక్, ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్, భూక్య వెంకన్న, బుర్ర నవీన్, వాంకుడోత్ రవి, నెహ్రూ నాయక్, అక్కినపల్లి వెంకట సాయి, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టాప్ర ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శంకరపట్నం వాస్తవం :**



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ యూనిట్ అధ్యక్షుడు భారత ప్రభాకర్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల మమత వైన్డింగ్ వర్క్స్ ఆవరణలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుక సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా లభించిన ఈ దేశ స్వాతంత్రాన్ని సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య ప్రభుత్వములో ప్రతి ఒక పౌరుని పైన ఉంటుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక పౌరునికి విద్య వైద్యం న్యాయం ఉచితంగా అందించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని అన్నారు. అదేవిధంగా ప్రజలందరి ఆకాంక్షలకు అనుగుణంగా పాటుపడుతూ నిరంతరము దేశాభివృద్ధి కొరకు కృషి చేస్తూ దేశ ఔన్నత్యాన్ని కాపాడుతూ భారతదేశాన్ని ప్రపంచము గర్వించదగ్గ స్థాయికి ఎదిగింప చేయవలసిన గురుతరమైన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టా. ప్ర. హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, మాజీ కౌన్సిలర్ వెన్నంపల్లి కిషన్, దాసరి మల్లేశం, ఆకుల సదానందం, టా ప్ర బాధ్యులు తాటిపాముల కనకయ్య, బొంగోని వెంకటయ్య, గౌరీశెట్టి సాంబయ్య, సయ్యద్ మునురుద్దీన్, దొంత హరికిషన్, చొల్లేటి మల్లారెడ్డి, పరాంకుశం, సనత్ కుమార్, గూడూరి స్వామి రెడ్డి, గాజర్ల బుచ్చి రాజం, నల్ల రాజిరెడ్డి, చాడ సమ్మిరెడ్డి, పెద్ద పేట రమేష్ గోగుల శబ్ద ప్రకాష్ విజయ గిరి చంద్రసేన మంచి కట్ల తిరుపతి, వేముల కర్ణాకర్, వేముల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.